దరఖాస్తులను ఎస్ఎల్ఏ పోకుండా చూడాలి : జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: సోమవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల కార్యక్రమంలో మొత్తం 450 ఫిర్యాదులు.ఫిర్యాదులను సత్వరం పరిష్క రించాలని ఆయా శాఖ అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్.ప్రజా ఫిర్యాదులు పరిష్కరించే విష యంలో కొన్ని శాఖలు వెనకంజ లో ఉన్నాయని వాటిని సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని తిక్కన ప్రాంగణంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను

2 లో

విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

మంగళవారం 29, జులై-2025 4 పేజీలు

చెన్నై - సూళ్లూరుపేట ఈఎంయూ రైల్ సేవలను నాయుడుపేట వరకు పొడిగించండి : ఎంపీ వేమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: ప్రస్తుతం చెన్నై – సూళ్లూరు పేట మధ్య నడుస్తున్న ఈఎంయూరైల్ సేవలను నాయుడు పేట వరకు పొడిగించాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారు కేంద్ర రైల్వే సహాయ మంత్రి శ్రీ వీరన్న సోమన్న గారికి విజ్ఞప్తి చేశారు. సోమవారం ఈ మేరకు ఢిల్లీలోని కేంద్ర మంత్రి కార్యాలయంలో సోమన్నను కలసిన ఎంపీ వేమిరెడ్డి.. నాయుడుపేటలోని సదరన్ రైల్వే ప్యాసింజర్స్ వెల్ఫేర్ అసోసి యేషన్ వారు ఇచ్చిన వినతి పత్రాన్ని అందించారు. నాయుడుపేటతో సహా తిరుపతి జిల్లాలోని చుట్టుపక్కల మండలాలు, గ్రామాల నివాసితులు, ఉద్యోగులు, వ్యాపార వ్యక్తులు, సాధారణ ప్రజల విజ్ఞప్తి మేరకు చెన్నై-సూళ్లూరుపేట మధ్య నడుస్తున్న ఈఎంయూరైలు సేవలను నాయుడుపేట వరకు పొడిగించడాన్ని పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. ఇటీవల నాయుడుపేట ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతోందని, దాంతో కార్మికులు, విద్యార్థులు, సాధారణ ప్రజల రోజువారీ ప్రయాణ అవసరాలు పెరిగాయన్నారు. ముఖ్యంగా చెన్నైకి ప్రయాణించే వారి సంఖ్య పెరుగుతోందని పేర్కొన్నారు. ప్రస్తుతం, చెన్నై మరియు సూళ్లూరుపేట మధ్య 11 ఎలక్ట్రిక్ మల్టిపుల్ యూనిట్రైళ్లునడుస్తున్నాయన్నారు. నాయుడుపేటకు 20 కి.మీ దూరంలో సూళ్లూరుపేట వరకే ఈఎంయూ సేవలు ముగియడంతో, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. దాంతో ఇతర ప్రత్యామ్నాయ రవాణా మార్గాలపై ఆధారపడాల్సి వస్తోందని చెప్పారు. ఈఎంయూ సేవలను నాయుడుపేట వరకు పొడిగించడం వల్ల చుట్టుపక్కల మండలాలు, గ్రామాల నుండి 5 లక్షల మంది జనాభాకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. చెన్నై, నాయుడుపేట సమీపంలోని పారిశ్రామిక ప్రాంతాలకు ప్రయాణించే శ్రామికులకు ఉపయోగమన్నారు. దాంతోపాటు అభివృద్ధి చెందుతున్న ఈ ప్రాంతంలో ఆర్థిక కార్యకలాపాలు, కనెక్టివిటీ మెరుగుపడుతుందని వివరించారు. ఈ పొడిగింపు చెన్నై-తిరుపతి కారిడార్‌లో నాయుడుపేటకు పెరుగుతున్న

2 లో

ధర్మస్థల హత్యోదంత ఘటనలపై

దర్యాప్తును వేగవంతం చేయాలి

ఏపీ మహిళా సమాఖ్య ఆందోళన

విశాలాంధ్రబ్యూరో నెల్లూరు : ధర్మస్థల హత్యోదంత ఘటనల దర్యాప్తును వేగవంతం చేయాలి.నిందితులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి.ఆంధ్ర ప్రదేశ్ మహిళాసమాఖ్య డిమాండ్ నెల్లూరు నగరంలో గాంధీ బొమ్మ వద్దనుండి అంబేద్కర్ విగ్రహం వరకు మహిళలు నిరసన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన సభలో సిపిఐ నగర కార్యదర్శి అరిగెల సాయి,మహిళా సంఘం జిల్లా కన్వీనర్ కే వినోదమ్మ, మహిళా సంఘం నగర అధ్యక్ష కార్యదర్శులు వనజ సోఫియా తదితరులు మాట్లాడుతూ గత వారం రోజులుగా వెలుగులోకి వచ్చిన కర్ణాటక రాష్ట్రంలోనీ మంజునాథ దేవాలయం ధర్మస్థలంలో వందలాది మంది యువతులు, మహిళలపై దారుణమైన అత్యాచారం హత్యోదంతం ఘటనలు భయానకంగా వున్నాయనానరు. తీవ్రమైన ఆవేధనను, ఆందోళనను కల్గిస్తున్నాయినీ, ఈ హత్యోదంత ఘటనలపై సమగ్ర దర్యాప్తును జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని, సిపిఐ,ఆంధ్ర పదేశ్ మహిళా సమాఖ్య డిమాండ్ చేశాయి. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ఈ హత్యోదంత పరంపర మనసును కలిచి వేస్తుందని, ఆశ్రమాల పేరుతో, ఆలయాల పేరుతో,ఆధ్యాత్మిక చింతన పేరుతో, భక్తి పేరుతోమహిళలను వంచిస్తూ,సమాజంలో పెద్ద మనుషులుగా మతగురువులుగా, చెలామణిఅవుతూమహిళల మానప్రాణాలను హరించివేస్తున్నారని, తమకున్న అధికార బలం అండబలం, డబ్బు పలుకు బడితో చేసిన నేరాలు బయట పడకుండా నిర్దోషులుగా చెలామణి అవుతున్నారనడానికి ప్రత్యక్ష సాక్ష్యం ధర్మస్థల ఉదంతాలే అన్నారు1998 నుండి 2014 వరకు దాదాపు 500 పైగా అమ్మాయిలు శవాలు పూడ్చిపెట్టారంటే ఆరాష్ట్ర ప్రభుత్వం పోలీసు అధికారులు చూపిన నిర్లక్ష్యం కనిపిస్తుందని,ధర్మస్థల యాజమాన్యం నేరాల సాక్ష్యాధారాలను కూడా లేకుండా చేశారని,ప్రభుత్వం ను కూడ తమ కనుసన్నలలో ఉండేలా చేసుకున్నారనే అభిప్రాయం కలుగుతోందన్నారు.విజిల్ బ్లోవర్ అయిన మాజీ పారిశుద్ధ్య కార్మికుడు బయటకు వచ్చి తను చేసిన పాపాలను చెప్పుకోవాలి అనే భావంతో తనతో బలవంతంగా ఖననం చేయించిన మృతదేహాలను బయటకు తీయమని కోరాడు. జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ముందు పారిశుద్ధ్య కార్మికుడి ఒప్పుకోలు స్టేట్మెంట్ లో లైంగిక దాడులు, హత్యలు, ఖననాలు దహన సంస్కారాల భయంకరమైన వివరాల వెల్లడి సభ్యసమాజం భయం తో నివ్వెర పోయేలా వుంది అన్నారు. 1998 నుండి 2014 వరకు వందలాది మందిపై అత్యాచారాలు, హత్యలు, దహనం లేదా ఖననం చేయబడుతున్నాయని, ఇప్పటివరకు అది వెలుగులోకి రాకపోవడం దిగ్భ్రాంతికరం. 2014 తరువాతఇంకెన్నిజరిగాయో ,తలుచుకుంటే భయంగా ఉందన్నారు..కొంతమంది తల్లిదండ్రులు ఫిర్యాదులు చేసినప్పటికీ ధర్మస్థల పోలీసులు పూర్తిగా ఉదాసీనంగా ఉన్నారనిఆవేదనవ్యక్తంచేశారు.ముఖ్యంగా ధర్మస్థల పోలీస్ స్టేషన్‌లో నమోదైన తప్పిపోయిన వారందరి స్థితి నివేదికను తయారు చేయాలనీ, ఇది ధర్మస్థల ఆలయ ట్రస్ట్ యొక్క ప్రభావంశక్తిని రాజకీయ శక్తికి వారి సామీప్యాన్ని స్పష్టంగా వెల్లడిస్తుందనీకర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం బాధితులకు న్యాయం చేయడంనిందితులుఎంత శక్తివంతులైనా శిక్ష నుండి బయటపడకుండా చేయాలని ట్రస్ట్ లపేరుతో ఆశ్రమాల పేరుతో నడుస్తున్న సంస్థల కార్యకలాపాలపై పోలీస్ అధికారులు నిఘా ఉంచాలని డిమాండ్ చేశారు. భేటీ బచావో, బీటీ పడావో అనే బీజేపీ నినాదం అమ్మాయిలని అనుభవించండి,చంపండి పూడ్చి పెట్టండి. అనుకునే విదంగా ఉందన్నారు. హిందువునని గర్వించు.హిందువుగా జీవించు అంటూ ప్రచారం చేసే బీజేపీ హిందూత్వ ముసుగులో మహిళల మాన ప్రాణాలను దోచుకోవడమే ప్రధానంగా పెట్టుకున్నట్లు ఈ ఘటన లో అర్థమవుతుందని బిజేపీ నాయకులే మంజునాథ్ దేవాలయం ట్రస్టీలుగా ఉన్నారని వారి కనుసన్నల్లోనే ఈ అరాచకాలన్నీ జరిగాయని తెలుస్తున్నది.ఇదే కాదు గతంలో ఆంధ్రప్రదేశ్ లో పుట్టపర్తి, విశాఖపట్నం, మహారాష్ట్ర,కర్ణాటకపలురాష్ట్రాల్లో

2 లో



- అధిక ఫీజులు వసూలు
- నిద్ర మత్తులో విద్యాశాఖ
- ప్రైవేటు స్కూళ్లకు అధికారులు వత్తాసు

ప్రైవేటు స్కూళ్ల దోపిడి..!

కలువాయిలో నాలుగు ప్రైవేటు స్కూలు ఉన్నాయి. నిరుపేద, మధ్య తరగతి ప్రజలున్న ఆ గ్రామం లో ప్రైవేటు స్కూళ్ల దోపిడి ఇష్టారాజ్యంగా మారి పోయిం ది. సరైన వసతులు, సౌక ర్యాలు లేకుండానే ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తు న్నారు. విద్యార్థుల తల్లి దండ్రు లను జల గల్లాగా పట్టిపీడి స్తున్నారు. ప్రతి ప్రైవేటు స్కూల్లో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలున్నాయి.

పాఠ్య పుస్తకాలు కానీ, యూనిఫాంలు కానీ అమ్మకూడదన్న నిబంధనలు ఉన్న, దానికి విరుద్ధంగా కలువాయిలోని ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం నిబంధనలు మీరి స్కూల్లోనే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న విద్యాశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఉదాహరణకు ఎల్కేజీ స్కూల్ బుక్స్ 2000, యూకేజీ 3000రు, ఆరో తరగతి రూ.7000, తొమ్మిదవ తరగతి రూ.7800 , పదవ తరగతికి రూ.15000, ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఉదాహరణలు ఉన్నాయి. అన్నీ తెలిసిన జిల్లా స్థాయి నుండి మండల స్థాయి వరకు అధికారులు తెలిసిన ప్రవైట్ స్కూల్ వారికే వత్తాసు పలుకుతున్నారు. కూలి నాలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న నిరుపేదలైన కుటుంబాలు వారు

2 లో

100మంది గిరిజనులకు ఎన్ఆర్ఐలు అన్నదానం

విశాలాంధ్ర-కావలి : సంయుక్త సేవాసంస్థ ఆధ్వర్యంలో కీ శే. గోలే.చంద్రశేఖర్ 17వ వర్థంతి సందర్భంగా కావలి పట్టణం నివాసులు వృత్తి రీత్యా విదేశాల్లో ఉంటున్న వారి అక్కయ్య, బావ వాకాటి.మహేంద్ర-శ్రీదేవి దంపతులు సంయుక్త సేవా సంస్థ ఆధ్వర్యంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర ద్వారా కావలి పట్టణం పరిసర ప్రాంతమైన పాత వినాయక గిరిజన కాలనీలో 100 పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ వాకాటి మహేంద్ర - శ్రీదేవిలు వృత్తి రీత్యా విదేశాల్లో ఉన్నా కూడా తాము పుట్టిన గడ్డపై ఉన్న అభిమానంతో సంయుక్త సేవా సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేయడమే కాకుండా సంస్థ ద్వారా చేస్తున్న సేవలకు తమ వంతు సాయం అందిస్తూ తోడ్పాటు నిస్తున్నారని తెలిపారు. దీనిలో భాగంగానే నేడు పేదలకు అన్నదానం చేసిన వాకాటి మహేంద్ర- శ్రీదేవి దంపతులకు ధన్యవాదాలు తెలుపుతూ ఉన్నామని తెలిపారు. అలాగే కీ శే. గోలే. చంద్రశేఖర్ ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తున్నామని తెలిపారు..

ప్రైవేటు స్కూళ్ల దోపిడి..!

(మొదటి పేజీ తరువాయి)

తమ బిడ్డల భవిష్యత్తు బాగుంటుంది.ప్రైవేట్ స్కూల్లో చేర్పిస్తే అధిక ఫీజులు వసూలు చేస్తూ ధనార్జన ద్యేయంగా ప్రవైట్ స్కూల్ యాజ మాన్యాలు వ్యవహరిస్తు న్నారు.స్కూల్ బస్‌లు సైతం ఫిట్నెస్ లేని బస్ లు,ఒక్కో బస్ లో సీట్లకు మించి పిల్లలని ఎక్కించి పంపటం కళ్ళ ముందు చేస్తున్న విద్యా శాఖకు, రోడ్డు రవాణా సంస్థ అధికారులకు కళ్లకు గంతలు కట్టుకుని ఉన్నట్లుగా వ్యవహరిస్తున్నారు.మండలంలో ఇంత జరుగుతున్న, మండల స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అధికారులు ఏమి చేస్తున్నా రనీ విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.చివరికి స్కూల్ యూనిఫాంలో కూడా మెటీరి యల్ తెచ్చి కుట్టిచ్చి అక్కడే అమ్ముతున్నా వైనం ఉదాహరణకు ఎల్కేజీ నుండి ఫోర్త్ క్లాస్ వరకు ఒక యూనిఫామ్ రూ.800, 9వ తరగతి విద్యార్థులకు ఒక యూనిఫామ్ రూ.1800 కు నిర్ణయించి ధరలకు కొనుగోలు చేయాలని తల్లిదండ్రులకు ఫోన్ చేసి పీడిస్తున్నారు, అంతేకాక సగటు విద్యార్థికి సోమవారం నుండి గురువారం వరకు 2యూనిఫామ్ శనివారం రోజు తెల్ల యూనిఫామ్లు ఖచ్చితంగా కొనుగోలు చేయాలని,లేకపోతే స్కూల్లో విద్యార్థులను అనుమతిం చేది లేదంటూ, ఖరాఖండిగా వ్యవహరిస్తున్నారు. లేకపోతే పిల్లలను స్కూల్ బయట నిల బెట్టడం వంటి కార్యక్రమాలు కూడా చేస్తున్నారు. ఇది ఎలా ఉంటే ప్రైవేట్ స్కూల్లో చదువు చెప్పే టీచర్లకు కనీస అర్హత డిగ్రీ అయినా ఉండాలని ఉన్న, అలాకాకుండా పదో క్లాస్ ఫెయిల్, ఇంటర్మీడియట్ ఫెయిల్, కేరళ రాష్ట్రం నుంచి అనుభవం లేని అతి తక్కువ జీతాలుకు కాంట్రాక్ట్ పద్ధతిలో మాట్లాడుకుని అన్ని ప్రైవేటు స్కూళ్లలో విద్యాభ్యాసం చేస్తు న్నారు. ఇలా ఉంటే ఇంకా రానున్న రోజుల్లో పెన్నులు, బ్యాగ్ లు కూడా ఒక రేటు పెట్టీ అమ్మెల ఉన్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి తగు చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుకుంటున్నారు.

దర్యాప్తును వేగవంతం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

బాబాల పేరుతో,స్వామీజీ ల పేరుతో, బ్రహ్మ కుమారి ల పేరుతో ఆధ్యాత్మిక గురువులు పేరుతో అమ్మాయిల ను వంచించి వెలుగులోకి వచ్చిన కేసులు కోకొల్లలువీటి మీద ప్రభుత్వాలు నిఘా ఉంచకపోవడంవల్లఇటువంటిఅరాచకాలకు అంతులేకుండా ఉందన్నారుధర్మస్థల ఉదంతం పై సమగ్ర దర్యాప్త ను వేగవంతం చేయాలని,దోషులను కఠినంగాశిక్షించాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నిరసనలు కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారుఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాళ్లు శిరీష,సాయి లత, సిపిఐ సీనియర్ నాయకులు వి రామరాజు,సిపిఐ నెల్లూరు నగర సహాయకార్యదర్శి సిరాజ్, ఏఐటీయూసీ జిల్లాఅధ్యక్షులుజిలాని ఖాన్,రైతుసంఘం అధ్యక్షుడు శాన్వాస్ నగర సిపిఐ నాయకులు నాగేంద్ర, సుబ్బరాయుడు, తదితరులు ఈ ప్రదర్శనలు పాల్గొన్నారు.

నాయుడుపేట వరకు పొడిగించండి : ఎంపీ వేమిరెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

డిమాండ్‌ను, వ్యూహాత్మక ప్రాముఖ్యతను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. అలాగే సామాజికంగా ప్రయోజనకరంగా, ఆర్థికంగా లాభదాయకంగా ఉంటుందని వివరించారు.ఈ నేపథ్యంలో వినతిని పరిశీలించి ఈఎంయూ సేవలను సూళ్లూరుపేట నుండి నాయుడుపేటకు విస్తరించేందుకు వీలైనంత త్వరగా చర్యలు తీసుకునేందుకు సంబంధిత రైల్వే అధికారులను ఆదేశించాలని విజ్ఞప్తి చేశారు.

దరఖాస్తులను ఎస్ఎల్ఏ పోకుండా చూడాలి : జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్

(మొదటి పేజీ తరువాయి)

జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్, జాయింట్ కలెక్టర్ కే. కార్తీక్, జిల్లా రెవెన్యూ అధికారి హుస్సేన్ సాహెబ్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి మోహన్ రావు, డి.ఆర్.డి. ఏ పి. డి నాగ రాజకుమారి స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కొన్ని శాఖలు బియాండ్ ఎస్.ఎల్.ఏ పోకుండా ఫిర్యాదులను పరిష్కరించాలన్నారు. అంతేకాకుండా ప్రతి శాఖ కూడా ప్రజా ఫిర్యాదులకు సంబంధించి వచ్చిన ఫిర్యాదులు విషయంలో ఆడిట్ నిర్వహించుకోవాలని సూచించారు. సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో మొత్తం 450 ఫిర్యాదులు అందాయని అందులో అధికంగా రెవెన్యూ శాఖకు సంబంధించి-160,సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ కు సంబంధించి -52 , మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్-32, పంచాయతీరాజ్-36, స్కూల్ ఎడ్యుకేషన్-25, పోలీస్ శాఖకు సంబంధించి-43 మిగతావి ఉన్నాయన్నారు. వచ్చిన ఫిర్యాదులను ఆయా శాఖ అధికారులకు అందజేసి త్వరితగతిని పరిష్కరించవలసిందిగా జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఫిర్యాదుల పరిష్కార విషయంలో అలసత్వం ఉండకూడదని తెలిపారు.

ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వం ధ్యేయం : ఇంటూరి

విశాలాంధ్ర-వలేటివారిపాలెం:కూటమి ప్రభుత్వం ఏడాది పాలనపై ప్రజల సంతోషం వ్యక్తం చేస్తున్నారని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు.వలేటివారిపాలెం మండలం వలేటివారిపాలెం పంచాయతీ ఎస్సీ కాలనీలో సోమవారం జరిగిన సుపరిపాలన తొలి ఏడాది కార్యక్రమంలో కందుకూరు శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయంగా సీఎం నారా చంద్ర బాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. పార్టీ నాయకులు కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ సంవత్సర కాలంలో కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు అభివృద్ధి గురించి గ్రామ ప్రజలకు తెలియజేస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. వైసిపి ఐదేళ్ల పాలల్లో జనని అభివృద్ధి సంక్షేమం కూటమి ప్రభుత్వం ఏడాది పాలన అందించామని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నామని పెన్షన్ 1000 పెంచడానికి జగన్మోహన్ రెడ్డికి ఐదేళు పడితే చంద్రబాబు నాయుడు అధికారంలోకి రాగానే ఒక్క సంతకంతో పెన్షన్ 4 వేలకు పెంచారన్నారు. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా అంతమంది విద్యార్థులకు తల్లికి వందనం పథకం అందించామన్నారు. మహిళలకు ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామని, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సదుపాయం కల్పిస్తున్నామని తెలిపారు. త్వరలో రైతులకు పెట్టుబడి సహాయం కింద అన్నదాత సుఖీభవ పథకం ద్వారా నగదు జమ చేస్తామని తెలియజేశారు.గ్రామంలో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువచ్చినచొ వాటి సత్వర పరిష్కారాన్ని కృషి చేస్తానని గ్రామస్తులకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనస్వాగతం పలికి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, గ్రామ పార్టీ అధ్యక్షుడు కాకుమాని ఆంజనేయులు, వలేటి నరసింహం, గ్రామ సర్పంచ్ సాధు సుమలత, ఎంపీటీసీ నరసింహం, వలేటి శ్రీధర్ నాయుడు, కాకుమాని మాల్యాద్రి, గుత్తా మహేశ్వరరావు, గుత్తా కొండయ్య, తిరుపతి స్వామి, కొంకా రమేష్, మన్నం మధు,, పరిటాల శివ, గుత్తా అచ్యుత్, గుత్తా మధు యలమద మహేష్, సాధు చెన్న కేశవులు , చెరువుపల్లి సాంబయ్య, నవులూరి రాజా రమేష్, ప్రగడ శ్రీనివాసులు, ఘట్టమనేని లక్ష్మీనరసింహం కాకుమాని అశోక్, మండలంలోని అన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటింటికి సుపరిపాలన

విశాలాంధ్ర-ముత్తుకూరు : ఇంటింటికి తెలుగుదేశం పార్టీ చేపట్టిన సుపరిపాలన కార్యక్రమాన్ని మండలంలోని కృష్ణపట్నం గ్రామంలో స్థానిక టిడిపి నాయకులు రాగాల శివకృష్ణ, శ్రీ వేణుగోపాలస్వామి, సిద్దేశ్వరాలయాల చైర్మన్ మామిడాల శ్రీనివాసులు గ్రామంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వాళ్లు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ గత ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని ఏడాదిలోనే ఎక్కువ హామీలను నెరవేర్చడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం పింఛన్ల పథకాన్ని ఏడాదికి 250 రూపాయలు చొప్పున పెంచితే కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట కట్టుబడి ప్రారంభ నెల నుండి 4 వేల రూపాయలు పించనిచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కే దక్కిందన్నారు. అలాగే సర్వేపల్లి నియోజకవర్గంలో స్థానిక శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి సుపరిపాలన ద్వారా ఇంటింటికి తీసుకొని వెళుతున్నారని అందులో భాగంగానే తాము కూడా తమ గ్రామంలో ఆయన ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇంటింటికి వెళ్లి తమ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఇప్పటి వరకు నెరవేర్చిన హామీలను ప్రజలకు తెలియజేస్తున్నామని తెలిపారు. ఇప్పటికే మూడు సిలిండర్లు ఉచితంగా, పింఛన్లు 4,000, తల్లికి వందనం ప్రతి ఇంట్లో ఎందరు పిల్లలు చదువుకుంటుంటే అందరికీ ఇవ్వడం జరిగిందన్నారు. ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కూడా చేసేందుకు ఇప్పటికే రంగం సిద్ధం చేశారు అన్నారు. తమ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి తీరుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

మహిళలతో గౌరవ మర్యాదలతో కలిగివుండాలి

విశాలాంధ్ర -రాపూరు : సూపర్ సిక్స్ పథకాల అమలులో భాగంగా ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని విజయవంతం చెయ్యాలని ఆర్టీసి రాష్ట్ర ఈడి ఓ అప్పలరాజు, జోనల్ ఈడీ నాగేంద్ర కుమార్ తెలిపారు. సోమవారం రాపూరు ఆర్టీసి డిపోను సందర్శించి డిపో సిబ్బందికి పలు సూచనలు తెలిపారు.ఆర్టీసీ సిబ్బంది మహిళల పట్ల గౌరవ మర్యాదలు కలిగి ఉండాలన్నారు. బస్సులో ఫుట్ బోర్డు, సీట్లు కండిషన్ లో ఉండేలా జాగ్రత్త పడాలని సూచించారు. రాపూరు డిపోకు రెండు కొత్త సర్వసులను మంజూరు చేశామని ఈ సందర్భంగా తెలిపా రు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో ముందు వుండే పరిసరాలలో ఈడి ఓ అప్పలరాజు, జోనల్ ఈడీ నాగేం ద్ర కుమార్ చెట్లను నాటారు. వీరి వెంట డిఎం వై.అనిల్ కుమార్, సిటీ ఎంలు, ఆర్టీసీ అధికారులు, గారేజ్ సిబ్బంది పాల్గొన్నారు.

నేతాజీ మున్సిపల్ కార్మికుల యూనియన్ పతాకావిష్కరణ

విశాలాంధ్ర-కావలి :మున్సిపాలిటీలలో శానిటరీ కార్మికుల అవుట్సోర్సింగ్ విధానాన్ని రద్దుచేసి పర్మినెంట్ చేయాలని ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్రప్రధానకార్యదర్శి పీ.వీ. సుందర రామరాజు పిలుపు నిచ్చారు. నేతాజీ మున్సిపల్ కార్మికులు యూనియన్ యూనియన్ పతాకా విష్కరణ కార్యక్రమం నెల్లూరు జిల్లా కావలి మున్సిపల్ కార్యాలయం ఎదుట జరిగింది. ఈ కార్యక్రమానికి టియుసిసి కేంద్ర కమిటీ సభ్యులు టి రామచంద్రయ్య అధ్యక్షతన జరిగింది.సుందరరామరాజు ప్రసంగిస్తూ 1920 నాటి కార్మిక చట్టాలను కూడా నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయన్నారు. ఉద్యోగ భద్రత లేకుండా, పని గంటలు, కనీస వేతనాలు వేతన ఒప్పందాలు జరిగిన దాఖలాలు కనిపించడం లేదని, ప్రభుత్వాలు బాధ్యతారా రాహిత్యంగా వ్యవహరిస్తున్న కారణం చేత ప్రభుత్వ అధికారులు కూడా అదే బాటలో నడుస్తున్నారన్నారు. కావలి మున్సిపాలిటీలో 400 మంది శానిటరీ వర్కర్స్ ఉండగా దానిలో 40 మంది మాత్రమే పర్మినెంట్ వారు కాగా మిగిలిన అందరూ ఔట్సోర్సింగ్ లోనే పని భద్రత లేకుండా విధులు కొనసాగిస్తున్న అవుట్ సోర్సింగ్ కార్మికులకు పర్మినెంట్ ఉద్యోగులుగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాశం నరసింహ రావు మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్థాపించిన అంతర్జాతీయ,జాతీయ గుర్తింపు పొందిన కార్మిక సంఘం టి యు సి సి, కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ధరావత్ రవి, శెట్టిపల్లి ఆదిలక్ష్మి,ఎస్,ఎలమందలయ్య. కావలి కొండమ్మ, కావలి ఆదిశేషయ్య, శెట్టిపల్లి హైమావతి, శెట్టిపల్లి కొండయ్య, కర్రేటి కోటేశ్వరమ్మలతో పాటు మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

కలెక్టర్ ఆదేశాలతో విధుల్లో చేరిన తోపుగుంట విఆర్ఓ

విశాలాంధ్ర-కలువాయి : కలువాయి మండలంలోని తోపుగుంట సచివాలయం వీఆర్వో గా సోమవారం వంశీ ప్రదీప్ జాయిన్ అయ్యారు. వంశీ ప్రదీప్ బదిలీ ఉత్తర్వులను తాసిల్దార్ శ్యాంసుందర్ తొలుత బేఖాతారు చేశారు.ప్రత్యేక గ్రీవెన్స్ లో సైతం వీఆర్వో వంశీ ప్రదీప్ అర్జీ ఇచ్చాడు. సోమవారం జిల్లా కలెక్టర్ ఆనంద్ తాసిల్దార్ కు కాల్ చేసి వెంటనే తోపు గుంట విఆర్ఓ ను విధుల్లోకి తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల తో వెంటనే తోపుగుంటలో ప్రస్తుతం పని చేస్తున్న వి ఆర్ ఓ ను రిలీవ్ చేసి వంశీ ప్రదీప్ ను వీఆర్వోగా తాసిల్దార్ జాయిన్ చేసుకున్నారు.

హామీలను విస్మరించిన కూటమి ప్రభుత్వం

విశాలాంధ్ర-వలేటివారిపాలెం : ప్రజలను మోసం చేయడంలో చంద్రబాబునాయుడుకి వెన్నతో పెట్టిన విద్య అని వైయస్సార్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు హనుమోలు లక్ష్మీ నరసింహం విమర్శించారు.బాబు షూరిటీ -మోసం గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా ఆదివారం పోలినేని చెరువు గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు అనుమోలు లక్ష్మి నరసింహం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు అధికారం కోసంచంద్రబాబు అనేక హామీలను ఇచ్చారని అన్నారు. దీంతో ఆయనను నమ్మి ఓట్లువేసిన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. తొలినుంచి చంద్రబాబు చెప్పింది చేయడన్నారు. అయితే ప్రజలను మాయ మాటలతో మోసం చేయడంలో ఆయన దిట్ట అని విమర్శించారు.మహిళకు ఫ్రీ బస్సు 18 సంవత్సరాలు నిండిన వారికి నెలకి రూ.1500 నిరుద్యోగ భృతి, రూ.3000, బీసీలకి 50 సంవత్సరాల నుండి పెన్షన్ ఇవ్వకుండా మోసం చేశాడని ఆయన ప్రజలకు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీపార్టీ యువ నాయకులు యాళ్ళ శివకుమార్ రెడ్డి,గుత్తా గోపి ఇరపని అంజయ్య, పొట్టేళ్ల క్రిష్టయ్య,టెంకం కొండలరావు, ఇరుపని వీర వెంకటసత్యనారాయణ, వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వాసిరెడ్డికి ఏఎంసి డైరెక్టర్ బోలా శీను అభినందనలు

విశాలాంధ్ర -మనుబోలు: వాసిరెడ్డి రామిరెడ్డి బిజెపి మండల అధ్యక్షుడు ఎన్నికైన శుభ సందర్భముగా అభినందనలు శుభాకాంక్షలు తెలిపిన సర్వేపల్లి ఏఎంసి డైరెక్టర్ బోలా శీను. ఈ సందర్భంగా బిజెపి పార్టీలో దేశం కోసం ధర్మం కోసం ప్రజా సేవ చేసే వారికి మంచి గుర్తింపు ఉంటుందని.ముఖ్యంగా చాలా మంది ఐఏఎస్, ఐపీఎస్‌లు బీజేపీలో చేరుతున్నా రన్నారు. ఎందుకంటే బీజేపీ మాత్రమే ఈ దేశాన్ని సరైన దారిలో నడిపిస్తుంది అని నమ్ముతున్నారు.స్కాం లులేని పార్టీ బీజేపీ, వారసత్వ రాజకీయ నాయకులు లేని ప్రజల పార్టీ కార్యకర్తల పార్టీ బీజేపీ అని నమ్ముతున్నారు, కాబట్టి మేధావులందరూ బీజేపీ లోకి వస్తున్నారు. ఇంతకు ముందు కేవలం బీజేపీకి ఓటు మాత్రమే వేసే మేధావులు ఇప్పుడు పార్టీలోకి వచ్చి మరి సేవలు అందిస్తున్నారు.భారత్ విశ్వగురు అవుతుంది అని నమ్ము తున్నారు. ఇప్పటి భారత్ చేసి చూపిస్తుందన్నారు.

సోమిరెడ్డికి మంత్రి పదవి ఖాయం: రాయపాటి ఆశాభావం

విశాలాంధ్ర-మనుబోలు: సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి మంత్రి పదవి ఖాయంగా వస్తుందని రాష్ట్ర రైతు సంఘ ప్రధాన కార్యదర్శి రాయపాటి కిరణ్ ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం విశాలాంధ్ర ప్రతినిధితో మాట్లాడుతూవచ్చే నెలలో జరిగే మంత్రి విస్తరనలో తమ నాయకుడికి స్థానం కచ్చితంగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గత 40 ఏళ్లుగా టిడిపి పార్టీకి సేవలందిస్తున్న సోమిరెడ్డి సేవ లను అధిష్టానం గుర్తించి ఖచ్చితంగా మంత్రి పదవి ఇస్తుందని ఆశిస్తున్నామని తెలిపారు.మరి కొద్ది రోజుల్లోనే మరోసారి మంత్రిగా ప్రమాణ స్వీకారం తమ నాయకుడు చేయబోతున్నారన్నారు. ప్రతిపక్ష వైసీపీని దడ దడ లాడిస్తున్న సోమిరెడ్డి కు మంత్రి పదవి విజయ అవకాశాలు మెండుగా ఉన్నట్లు మండల టిడిపి యంత్రాంగం కూడా ఆశ భావం వ్యక్తం చేస్తోంది. జిల్లాలో వైసీపీని ఢీకొనే సత్తాతో పాటు టిడిపి సత్తాను చాటే వ్యక్తిగా రాష్ట్ర అధిష్టానం కూడా పేరుందున, సోమిరెడ్డికేమంత్రి పదవి దక్కే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు రాజకీయ విశ్లేషకులు కూడా భావిస్తున్నారు.

దుకాణాలను తనిఖీ చేసిన మున్సిపల్ కమిషనర్ కొర్రపాటి అనూష

విశాలాంధ్ర-కందుకూరు : పర్యావరణానికి ముప్పు తెచ్చే ప్లాస్టిక్ కవర్ల నివారణ కోసం మున్సిపల్ కమిషనర్ కొర్రపాటి అనూష ఆధ్వర్యంలో మున్సిపల్ అధికారులు ఉద్యోగులు సోమవారం పట్టణంలోని పలు దుకాణాలను తనిఖీ చేశారు ఈ సందర్భంగా దుకాణదారులతో కమి షనర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్లు వినియోగించవద్దని కాగితపు కవర్లు వినియోగించాలని సూచించారు మరో సారి కవర్లు లభిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

భవన నిర్మాణ కార్మికులకు

ఇళ్ళ స్థలాలు, పక్కా గృహాలు మంజూరు చేయాలి

విశాలాంధ్ర -రాపూరు : భవన నిర్మాణ కార్మికులకు ఇళ్ళు స్థలాలు ఇచ్చి పక్కా గృహాలు మంజూరు చేయాల ని ఐఎఫ్ టియు జిల్లా గౌరవ అధ్య క్షులు,డి పి పోలయ్య డిమాండ్ చెసారు.భవన నిర్మాణ కార్మికుల సంఘం, భారత కార్మిక సమైఖ్య సంఘాల మండల కార్య వర్గం అధ్వర్యంలో సోమవారం ఐఎఫ్‌టియు జిల్లా కార్యాలయం నుండి కార్మికులు పెద్ద ఎత్తున ఎర్ర జెండాలు చేత బూని కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో భవన, నిర్మాణ కార్మికులకు ఇళ్ళ స్థలాలు ఇచ్చి పక్కా గృహాలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఆ హామీలను అమలు చేయాలనీ నినాదాలు చేస్తూ సైదాపురం పుర వీధుల్లో ప్రదర్శనగా బయల్దేరి బస్టాండ్ సెంటర్‌లో రాస్తారోకో చేశారు. అనం తరం సైదా పురం కార్యాలయం వద్ద ధర్నా ఆందోళన చేసి తహశీల్దారుకు వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా ఐఎఫ్‌టియు జిల్లా గౌరవ అధ్యక్షుడు డిపి పోలయ్య మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న భవన నిర్మాణ కార్మికులు సుమా రుగా 40 రకాల వృత్తులలో పనిచేస్తూ భవన నిర్మాణ రంగాన్నే నమ్ముకుని జీవిస్తున్నారన్నారు. గడిచిన ఆరు సంవత్స రాలుగా భవన నిర్మాణ రంగం ఉపాధి కోల్పోయి కార్మి కులు దుర్భర జీవితం గడుపుతు న్నారన్నారన్నారు. ఈ నేపధ్యంలో భవన నిర్మాణ కార్మికులు బాడుగ ఇళ్ళల్లో ఉంటూ బాడుగలు కట్టు కోలేక ఆర్థికముగా చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు. ఈ నేపద్యంలో సైదాపురం మండలం మొలకల పూండ్ల గ్రామ సర్వే నెం.883లో 13 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. భూమిలో కొందరు ఇళ్ళు నిర్మించుకొని నివసిస్తున్నారు. ఇళ్ళ స్థలాలను ఆక్రమణలు తొలగించి భవన నిర్మాణ కార్మికులకు ఇళ్ళస్థలాలు ఇచ్చి పక్క గృహాలను నిర్మించాలన్నారు. గతంలో తహశిల్దారు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొండాపు చెం గల్ రావు,ఐఎఫ్ టియు జిల్లా నాయకులు, డేగా శ్రీనివాసులు, దుడ్డు నవకోటి, జిల్లా నాయకులు, భవన నిర్మాణ కార్మిక సంఘం మం డల అధ్యక్షులు మహంకాళి అనీల్, భవన నిర్మాణ కార్మిక ప్రధాన కార్య దర్శి పెనమల వెంకటరమణయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం మం డల ఉపాధ్యక్షులు తమ్మిసెట్టి పోల య్య, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల సహాయక కార్యదర్శి దేవ ళ్ళ వెంకటేశ్వర్లు, ఏటూరు జనార్ధ న్, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కోశాధికారి దేవళ్ళ శ్రీనివా సులు తదితరులు పాల్గొన్నారు.

మనుబోలు ఎమ్మార్వో కార్యాలయంలో అర్జీలు స్వీకరించిన: తాహసిల్దార్

విశాలాంధ్ర-మనుబోలు : గ్రీవెన్స్ డే సందర్భంగా మనుబోలు తాహ సిల్దార్ కార్యాలయంలో సోమవారం తాహసిల్దార్ రమాదేవి పలు సమ స్యలపై లబ్ధిదారుల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా నిన్నిత కాల వ్యవధిలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ప్రతివారం కార్యాలయంలో జరిగే గ్రీవెన్స్ డే ను రైతులు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రీవెన్స్ డే రోజున అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉండి ఆయా శాఖలకు సంబం ధించిన సమస్యలను పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్ ప్రధీప్, ఏవో నజీమున్నీసా, ఎంఈఓ రమేష్ కుమార్, ఈవోపీఆర్ ది నారాయణ, ఏపీఎం రాజమ్మ ,ఏపీఓ వనజాక్షి, అంగన్వాడి సూపర్వైజర్ పద్మజ, హెల్త్ సూపర్వైజర్ రాజయ్య, వెలుగు సిసి శీను తదితర అధికారులు పాల్గొన్నారు.

కలర్స్ మున్నా డాన్స్ వార్షికోత్సవ వేడుకల్లో కావలి ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కావలి : కావలి పట్టణం మొగల్ హబీబ్ బేగ్ షాదీ మం దిర్ లో ఆదివారం రాత్రి 'రౌంక్ న్ రోల్ ' డాన్స్ మాస్టర్ కలర్స్ మున్నా డాన్స్ 23వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి..ఈ కార్యక్రమా నికి స్థానిక ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొనడంతో సభా ప్రాంగ ణంలో పండగ వాతావరణం నెలకొంది.డాన్సర్స్ తోఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికిన మున్న డాన్స్ మాస్టర్, కళాకారులు,వార్డు నాయ కులు. అనంతరం మాజీ ఎంపీ మాగుంట సుబ్బరామిరెడ్డి విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు.డాన్స్ మాస్టర్ మున్నా ఆధ్వ ర్యంలో జరిగిన డాన్స్ ప్రోగ్రాం ఎమ్మెల్యే తిలకించారు.ఎమ్మెల్యే మీద కంపోజ్ చేసిన స్పెషల్ సాంగ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చిన్నారుల నృత్య ప్రదర్శనలు ఆహ్రూతులను ఆకట్టుకున్నాయి. ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి కళాకారులను అభినందించి ఘనంగా సన్మానించారు.. ఎమ్మెల్యే మాట్లాడుతూ..ఈ కార్యక్రమంలో పాల్గొంటాం చాలా సంతో షంగా ఉందని మున్న ఎంతో కష్టపడి ఈ స్థాయికి వచ్చాడని కావలి నియోజకవర్గంలో ఉన్న కళాకారులకు అన్ని విధాలుగా అండగా ఉంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

గ్రీవెన్స్ డేకు రెండు అర్జీలు

విశాలాంధ్ర-కలువాయి : సోమవారం రోజు మండల తాసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కి రెండు పట్టాదారు పాస్ పుస్తకాలు కొరకు అర్జీలు వచ్చినట్లు, తాసిల్దార్ శ్యాంసుందర్ రాజా తెలిపారు. వచ్చిన అర్జీలను పరిశీలించి పాస్ పుస్తకాలు మంజూరు చేస్తామని తెలియజేశారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

విశాలాంధ్ర-కావలి : కావలి మండలం, ముసునూరు అరుంధతి వాడకు చెందిన 38 ఏళ్ల పోతిపోక రవి రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందాడు. గౌరవరంలోని తన అక్కకు ఆరోగ్యం బాగోలేదని తెలిసి, ఆమెకు మందులు, కొబ్బరినీళ్లు తీసుకుని ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా, చెంచుగాని పాలెం క్రాస్ రోడ్డు వద్ద ఓ ప్రైవేటు ట్రావెల్ బస్సు ఢీకొంది. ఈ ప్రమాదంలో రవి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కావలి రూరల్ ఎస్సై తిరుమలరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆగని అక్రమ నిర్మాణం

అన్నీ తెలిసిన నోరు మెదపని రెవెన్యూ అధికారులు
వాగు పోరంబోకు స్థలంలో దర్జాగా మట్టి రోడ్డు నిర్మాణం

విశాలాంధ్ర-కలువాయి : కలువాయి మండలం లోని వేరుబొట్లపల్లి గ్రామంలో ఒక ఎన్ఆర్ఐ దౌర్జన్యముగా. కనుపూరు పల్లి పంచాయతీలోని వెరుబట్లపల్లి గ్రామంలో 817 సర్వేనెంబర్ లో గల వాగు పోరంబోకు ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి దాదాపుగా 200 అంకణాలలో భారీ భవనం నిర్మిస్తున్న ఒక ఎన్ఆర్ఐ. ఈ విషయము కలువాయి రెవెన్యూ ఆఫీసులో తెలియచేసిన సంబంధిత అధికారులు పట్టి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. రెవెన్యూ అధికారులుకు భారీ స్థాయిలో ముడుపులు అందినట్లు సమాచారం. అక్కడ నిర్మిస్తున్న భవనము కింద గతంలో ఎండాకాలం మూగజీవులకు నీటి కోసం చెక్ డ్యాము ను నిర్మించి ఉన్నారు. ఆ ఎన్ఆర్ఐ చెక్ డ్యామ్ పూడ్చి దానిపై ఒక పెద్ద బిల్డింగును నిర్మిస్తున్నది. ఎక్కడి నుంచో వచ్చి గవర్నమెంట్ స్థలాలను ఆక్రమించి ఈ విధముగా చేస్తున్నా ఇటు రెవెన్యూ , అటు పంచాయితీ, అధికారులుపట్టి పట్టనట్లు వ్యవహరిస్తున్నట్లు ఆ గ్రామ ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా స్థాయి ఉన్నత అధికారులు స్పందించి ఈ ఆక్రములను తొలగించాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

ఏఎంసి చైర్మెన్‌గా అవకాశం కల్పించండి

విశాలాంధ్ర-కందుకూరు : కందుకూరు నియోజకవర్గం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం , ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎస్సీ మహిళకు కేటాయించడం పట్ల ఎస్సీ సామాజిక వర్గానికి సంబంధించిన నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తంచేశారు. కందుకూరు నియోజకవర్గం శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వరరావును క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు రెబ్బవరపు మాల్యాద్రి ఆధ్వర్యంలో మాదిగ సామాజిక వర్గానికి సంబంధించిన నాయకులు సోమవారం ఎమ్మెల్యే కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. రెబ్బవరపు మాధవికి ఏఎంసి చైర్మెన్ గా అవకాశం కల్పించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. స్పందించిన ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీకి అండగా నిలబడి , కష్టపడి పనిచేసిన వారిని అధిష్టానం గుర్తుపెట్టుకొని అవకాశాలు కల్పిస్తుందన్నారు. కందుకూరు నియోజకవర్గంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఏర్పడిన తర్వాత ఎస్సీలకు కేటాయించడం ఇదే తొలిసారి కాగా అందునా మహిళలకు కేటాయించడం చూస్తుంటే చంద్రబాబు నాయుడుకు మహిళల పట్ల ఉన్న చిత్తశుద్ధికి ఇదే నిదర్శనంగా ఉందన్నారు. ఎమ్మెల్యే నాగేశ్వరరావుని కలిసిన వారిలో నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే , కందుకూరు పట్టణ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు వంకాయలపాటి రాజేంద్రప్రసాద్, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చదలవాడ కొండయ్య , నెల్లూరు పార్లమెంటు ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు అక్కిలగుంట ప్రకాశం, కందుకూరు నియోజకవర్గం ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు గోచిపాతల ప్రసాదు, పూండ్ల పెంచలయ్య , కార్యనిర్వహక కార్యదర్శి గౌడపేరు ప్రసాద్ రావు , తెలుగుయువత ఉపాధ్యక్షులు జడ రవీంద్ర బాబు, ఉలవపాడు మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు రావినూతల రమేష్ బాబు, లింగసముద్రం మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు తాళ్లూరి ముసలయ్య , ఉలవపాడు మండలం తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి గడ్డం నవీన్, ఆలూరి ఆనందరావు, సీనియర్ నాయకులు చెరుకూరి ప్రసాదు, దారా రాజారత్నం, జడ యానాది, పందల వినయ్ కుమార్ , జనసేన నాయకులు సుమన్ తదితరులు ఉన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధిని వెంటనే పునరుద్ధరించాలి

విశాలాంధ్ర-నెల్లూరు : భవన నిర్మాణ కార్మికులకు సంబంధించిన సంక్షేమ నిధిని వెంటనే పునరుద్ధరించాలనిఏపీభవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న నిరసన కార్యక్రమంలో భాగంగా నెల్లూరులోని జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట భవన నిర్మాణ కార్మికులు నిరసన తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్కు వారు ఓ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కే.అంజనేయులు ముక్తియార్‌లు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు సంబంధించిన 1400 కోట్ల రూపాయలను వెంటనే సంక్షేమ నిధికి జమ చేయాలన్నారు. అదేవిధంగా ప్రసూతి అంగవైకల్యాలను పెండింగ్ లను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం క్లియర్ చేయాలని వారు డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం చేసి నిర్లక్ష్యం వల్ల ఐదు సంవత్సరాలుగా భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధి దారి మళ్ళీందని దానిని వెంటనే జమ చేయాలని వారు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు ఎస్కే మహమ్మద్, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

విద్యా వ్యవస్థలో సమూల మార్పులకు నారా లోకేష్ శ్రీకారం

- ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు.
- ఉన్నత పాఠశాలకు తన వంతు సహకారం
- ఎన్‌ఆర్‌ఐలు, ధనవంతులు పి4లో భాగస్వామ్యం
- నూతన సభా వేదిక ప్రారంభంలో ఎమ్మెల్యే ఇంటూరి

విశాలాంధ్ర-వలేటివారిపాలెం:వలేటివారిపాలెంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దాతల సహకారంతో నూతనంగా నిర్మించిన సభా వేదికను సోమవారం ఉదయం కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ప్రారంభించారు. ముందుగా పాఠశాలలో ఈ సభా వేదిక ప్రారంభానికి విచ్చేసిన ఎమ్మెల్యే కి ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ మండల, జిల్లా పరిషత్ పాఠశాలల్లో ఎంతోమంది బాగా కష్టపడి చదువుకొని ఉన్నత స్థాయికి వెళ్లారని తెలిపారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ రాష్ట్ర విద్యా వ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. ఉపాధ్యాయుల బదిలీల విషయంలో రాజకీయ జోక్యం లేకుండా చర్యలు తీసుకున్నారని తెలిపారు. ప్రైవేటు స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో వసతులు కల్పించి, విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. పాఠశాల ప్రారం భానికి ముందే విద్యార్థులకు పుస్తకాలు, నోట్ బుక్స్ అందించిన ఘనత నారా లోకేష్‌కు దక్కుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పి4 విధానంలో నియోజకవర్గానికి చెందిన ఎన్నారైలు, ధనవంతులు భాగస్వాములు కావాలని కోరారు. పాఠశాలల్లో వసతుల కల్పనకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సభా వేదికను నిర్మించిన దాతలు గుత్తా నరసింహం, శ్రీదేవి దంపతులను ఎమ్మెల్యే హృదయ పూర్వకంగా అభినందించారు.స్కూల్ ప్రధానోపాధ్యాయులు, గ్రామస్తులు కోరిన విధంగా జిల్లా పరిషత్ స్కూల్ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు, వలేటివారి పాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, గ్రామ పార్టీ అధ్యక్షుడు కాకుమాని ఆంజనేయులు, వలేటి నరసింహం, మాజీ ఎంపీటీసీ నరసింహం, వలేటి శ్రీధర్ నాయుడు,మాలకొండ ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ చెరువుపల్లి మాల్యాద్రి, మన్నం మాదవరావు,కాకుమాని మాల్యాద్రి, గుత్తా మహేశ్వరరావు, గుత్తా కొండయ్య, సాధు శ్రీలత తిరుపతి స్వామి, కొంకా రమేష్ మన్నం మధు,పరిటాల శివ, గుత్తా అచ్యుత్, గుత్తా మధు యలమద మహేష్, సాధు చెన్నకేశవులు, చెరువుపల్లి సాంబయ్య, నవులూరి రాజా రమేష్, ప్రగడ శ్రీనివాసులు ఘట్టమనేని లక్ష్మీనరసింహం కాకుమాని అశోక్ మండలంలోని అన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వివోఏలకు లోకోస్‌పై శిక్షణ

విశాలాంధ్ర-ముత్తుకూరు : వివోఏలకు లోకోస్పై శిక్షణ ఇస్తున్నట్టు ఏపీఎం లు తెలిపారు. సోమవారం సంఘమిత్ర కార్యాలయంలో రాష్ట్రం నుండి వచ్చిన సి ఆర్ పి శిక్షణ ఇస్తుందన్నారు. సుమారు మూడు రోజులు పాటు ఈ శిక్షణ ఉంటుందని వారు తెలిపారు. ఈ శిక్షణలో సెల్ఫ్ హెల్ప్ గ్రూపులు ఎలా ఏర్పాటు చేయాలి, వాటి నిర్వహణ ఎలా ఉండాలి, గ్రూపులతో సమన్వయం ఎలా చేసుకోవాలి, గ్రూపుల్లో ఉన్న సమస్యలు ఏ విధంగా తెలుసుకొని వాటిని ఏ విధంగా పరిష్కరించాలి అనే విషయాలపై ఈ శిక్షణ ఇస్తున్నట్టు వారు తెలిపారు.

పెంచలకోన క్షేత్రం నిత్య అన్నదాన పథకానికి రూ.1,18,000 వితరణ

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు మండలం, పెంచలకోన క్షేత్రంలో శ్రీ స్వామి వారి నిత్యాన్నదాన పథకానికి రైల్వే కోడూరుకు చెందిన నాలబాల.ఆనంద్ కుమార్ ధర్మ పత్ని రోహిణి లత రూ. 1,18,000 విరాళంగా అందజేశారు. నిత్య అన్నదాన పథకానికి నగదు రూపంలో ఉప కమిషనర్, కార్యనిర్వహణాధికారి పోరెడ్డి శ్రీనివాసులరెడ్డికి అందజేశారు.

ఎమ్మెల్యే కాకర్ల పై అసత్య ప్రచారాలు చేస్తే సహించం

జలదంకి మండల టిడిపి నేతలు హెచ్చరిక

విశాలాంధ్ర-కావలి : ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పై అసత్య ప్రచారాలు చేస్తే సహించేది లేదని వారికి తగిన బుద్ధి చెప్పి తీరుతామని జలదంకి మండల టిడిపి కన్వీనర్ పులుగుంట మధుమెహన్ రెడ్డి, జిల్లా టిడిపి ఉపాధ్యక్షుడు జయచంద్ర రెడ్డి, టిడిపి ఉదయగిరి నియొజకవర్గ రైతు సంఘం అధ్యక్షుడు పూనూరు భాస్కర్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు కరియావుల అప్పల నాయుడు హెచ్చరించారు.సోమవారం కావలి పట్టణంలోని జర్నలిస్ట్ క్లబ్ నందు వారు మండలంలోని టిడిపి నేతలతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ జలదంకి మండలంలోని గట్టుపల్లి రెవెన్యూ పరిధిలో 98 ఎకరాల మామిడి తోపును సదాశివరావు,తలసిల నరసింహారావు అనే వ్యక్తులు కొన్నారని తెలిపారు. అయితే దానిలో 88 ఎకరాలు సదాశివరావు అనే వ్యక్తిది కాగా 8 ఎకరాల 96 సెంట్లు తలసిల నరసింహారావు పేరు మీద ఉన్నట్లు తెలిపారు. అయితే 30 ఎకారాలు తలసిల నరసింహారావు కు అగ్రిమెంట్ రాసి ఉంది అంటూ వారి ఇద్దరి మధ్య భూవివాదం తలెత్తిందిని ఆ ఇరువురు ఓ యూట్యూబ్ చానల్ కు ఇంటర్యూ లలో చెప్పుకున్నట్లు తెలిసిందన్నారు. అయితే ఆ తోటలో కాపును ఎమ్మెల్యే కాకర్ల కోయించుకున్నారని సదాశివరావు నిందారోపణలు చేయటం మంచి పద్ధతి కాదన్నారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఉన్నత విద్యను అభ్యసించి ఎన్నారై గా సెటిల్ అయ్యి ప్రజాసేవ చేయటం కోసం కాకర్ల చారిటబుల్ ట్రస్టు ద్వారా ఎంతోమంది పేదలకు సహాయ సహకారాలు అందించారన్నారు. ఆయన కష్టపడి సంపాదించిన డబ్బును పేద ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తుంటే మామిడి తోటలో పండ్లు కోయించాల్సిన దుస్థితి ఆయనది కాదని స్థాయిని మరచి మాట్లాడితే తగిన బుద్ధి చెప్తామని పెర్కొన్నారు. మామిడి తోటలో భూ వివాదం ఉంటే అది మీరు మీరు తేల్చుకోవాలని అలా కాకుండా ఎమ్మెల్యే పై ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకొనేది లేదని మరోసారి ఇలాంటి ఆరోపణలు చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. సదాశివరావుకు వెనుక కొందరు వైసీపీ నేతలు ఉండి మాట్లాడిస్తున్నారని వారికి కూడా బుద్ధి చెప్పి తీరుతామని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి సీనియర్ నాయకులు మునగాల వెంకటేశ్వర్ రెడ్డి, ఉన్నం రవి, జాజుల శివరామయ్య, కంచర్ల వినోద నాయుడు, బడే వెంకటేశ్వర్లు రెడ్డి, శెట్టిపల్లి శ్రీనివాసులు, గునుపాటి బాబుల్ రెడ్డి, మరికొంతమంది సీనియర్ నాయకులు పాల్గొన్నారు

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం
విలేకరులు కావలెను
నెల్లూరు జిల్లాలో దిగువ పేర్కొన్న మండలాలలో పనిచేయుటకు విలేకరులు కావలెను.
ఇంటర్‌మీడియట్ చదివి, తెలుగు బాషా పరిజ్ఞానం కలిగిన వ్యక్తులు అర్హులు.
పనిచేయవలసిన మండలాలు :
నెల్లూరు సిటీ, నెల్లూరు రూరల్, టి.పి. గూడూరు, ఇందుకూరిపేట, వెంకటాచలం, పొదలకూరు, సంగం, కోవూరు, ఎ.ఎస్.పేట, ఆత్మకూరు, చేజర్ల, అనంతసాగరం, బుచ్చిరెడ్డిపాళెం, అల్లూరు, కొండాపురం, సీతారామపురం, దుత్తలూరు, వరికుంటపాడు, గుడ్లూరు, సైదాపురం
గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి
సంప్రదించవలసిన నెంబర్లు: 8074872332